హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అని, తమ పార్టీ అధినేత కేసీఆర్ సెక్యులర్ నాయకుడని ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. తమ పార్టీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బీజేపీతో పొత్తు పెట్టుకుంటామని తాము ఎక్కడా చెప్పలేదని, ఎవరినీ అడగలేదన్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఇతర నాయకులు బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ప్రసక్తేలేదనడం తగదని చెప్పారు. ఈ విషయంలో బీజేపీ నాయకులు మీడియాకు లీక్ లిస్తున్నారని, పత్రికల్లో రాయిస్తున్నారని అన్నారు. 15 రోజుల్లో నలుగురు గురుకుల విద్యార్థినులు ఆత్మహత్య చేసుకున్నారని, దీన్ని పట్టించుకోకుండా రాష్ట్రంలో సమస్యలే లేనట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీకి చక్కర్లు కొడుతున్నారని, కాంగ్రెస్ హైకమాండ్‌కు డబ్బు సంచులు మోస్తున్నారని ఆరోపించారు.

## వైటీపీపీ వద్ద ప్రజాభిప్రాయ సేకరణ నేడు

నల్లగొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో తెలంగాణ సర్కారు నిర్మిస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (వైటీపీపీ) వద్ద మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ జరగనుంది. ఇందులో ప్రజల నుంచి సానుకూలత వస్తేనే ప్లాంట్‌కు కేంద్ర పర్యావరణ శాఖ అన్ని అనుమతులు జారీ చేస్తుందని, అప్పుడే ప్లాంట్ నుంచి అధికారికంగా విద్యుదుత్పత్తికి మార్గం సుగమమవుతుందని జెన్‌కో అధికారులు తెలిపారు. ప్లాంట్‌లో ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఇళ్లు కోల్పోయిన గిరిజనులకు వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, కొంతమందికి పరిహారాలు అందలేదని, వాటన్నింటినిపై తేల్చాలని నిలదీసేందుకు భూ నిర్వాసితులు సిద్ధమవుతున్నారు.

## 825 శాతం పెరిగిన ఆక్సిజన్ బెడ్స్

» దేశవ్యాప్తంగా సర్కారు ఆస్పత్రుల్లో ప్రస్తుతం 5.15 లక్షల బెడ్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి): దేశంలో గడిచిన నాలుగేళ్లలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ బెడ్ల సంఖ్య 825 శాతం పెరిగినట్లు కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 5,15,345 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు తెలిపింది. అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ పడకల వివరాలను కేంద్రం తాజాగా విడుదల చేసింది. ఈ పడకలన్నీ ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 2020 ఏప్రిల్ నాటికి మన దేశంలో కేవలం 62,458 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం దేశంలో అత్యధికంగా 1,32,314 ఆక్సిజన్ బెడ్స్ మహారాష్ట్రలో ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం ఆ రాష్ట్రంలో 11,254 ఆక్సిజన్ బెడ్స్ ఉండేవి. 61,074 ఆక్సిజన్ బెడ్స్‌తో తమిళనాడు రెండో స్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్(42,221), గుజరాత్(40,708), పశ్చిమబెంగాల్(28,267), కర్ణాటక(27,707) రాజస్థాన్(20,116) నిలిచాయి. తెలంగాణలో 2020ఏప్రిల్ నాటికి సర్కారీ దవాఖానాల్లో 181 ఆక్సిజన్ పడకలుండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 13,664కు పెరిగినట్లు కేంద్రం పేర్కొంది. కాగా, దేశవ్యాప్తంగా ఉన్న ఆక్సిజన్ పడకల్లో 25.86 శాతం దక్షిణాది రాష్ట్రాల్లోనే ఉన్నాయి. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లో 1,33,289 ఆక్సిజన్ బెడ్స్ ఉన్నట్లు కేంద్రం పేర్కొంది.

## టీఎస్ పీఈసెట్ షెడ్యూల్ విడుదల

టీఎస్-పీఈసెట్- 2024 షెడ్యూల్‌ను శాత వాహన విశ్వవిద్యాలయం కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్ సోమవారం విడుదల చేశారు. ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ, డిప్లమా కోర్సుల్లో ప్రవేశాలకు గాను మార్చి 14 నుంచి మే 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆలస్యరుసుంతో మే 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

## ఖమ్మంలో చట్టవిరుద్ధంగా పోలీసుల ప్రవర్తన

» సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ప్రధాన కార్యదర్శి

ఖమ్మం, ఫిబ్రవరి19 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా పోలీసులు గ్రామాల్లో చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రజలను భయోత్పాతానికి గురి చేస్తున్నారని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య ఆరోపించారు. తమ పార్టీ కార్యదర్శి అశోక్, కమిటీ సభ్యుడు గోపన్న, సభ్యులు ఎస్కే మదార్, కే సురేష్‌ను ఫిబ్రవరి 14న అదుపులోకి తీసుకున్న పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఫిబ్రవరి 16న మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారని, వీరితోపాటు మరో 24 మందిపై సెక్షన్124-బి కింద కుట్ర కేసులు పెట్టారని విమర్శించారు. సీఎం జోక్యం చేసుకుని పోలీసు శాఖపై సమీక్ష చేయాలని కోరారు.

## భక్తుల కోసం మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు

కాజీపేట, ఫిబ్రవరి 19: మేడారం వేళ్లే భక్తులకోసం కాజీపేటలో ఏర్పాటు చేసిన బస్టాండ్‌లో సోమవారం కాజీపేట వాసవి క్లబ్ సభ్యులు మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు వెనిశెట్టి రఘు మాట్లాడుతూ... బస్టాండ్‌లో భక్తుల సౌకర్యార్థం మినరల్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్లబ్ సభ్యులు మాదం శెట్టి సంపత్, కొడకండ్ల చంద్రశేఖర్, గంప సంపత్, మునిగేటి రాజు, చిదిరాల కిశోర్, సంతోష్ పాల్గొన్నారు.



వాటర్‌ట్యాంక్ ఏర్పాటు చేసిన వాసవీ క్లబ్ సభ్యులు

# ఛత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగిద్దాం

### మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ టౌన్, ఫిబ్రవరి 19 : ఛత్రపతి శివాజీ గొప్ప పరిపాలనా దక్షుడు, కొట్లాది ప్రజల ఆరాధ్యుడని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ అన్నారు. సోమవారం హనుమకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఛత్రపతి శివాజీ జయంతిని నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి వినయభాస్కర్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నేతలు మోటె చిరంజీవి, పులి రజనీకాంత్, జానకి రాములు, సదానందం తదితరులు పాల్గొన్నారు.

● సుబేదారి : ప్రజల బాధను, భారాన్ని తన బాధ్యతగా స్వీకరించి ప్రజల స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని ఆరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపెల్లి శివాజీ అన్నారు. శివాజీ 394వ జయంతిని పురస్కరించుకుని బాలసముద్రంలోని ఆరె సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరె సంక్షేమ సంఘం సమీపంలో ఉన్న మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు సుమారు 200మందికి అల్పాహారం అందచేశారు.

● కాజీపేట : ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం కాజీపేటలో హిందూ వాహిణి ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్ర కడిపికొండ ఆర్వోబీ నుంచి కాజీపేట చౌరస్తామీదుగా హనుమకొండకు చేరుకుంది. ఈ ర్యాలీలో పెసరు తిలక్ కుమార్, మర్కా సునీల్ కుమార్, పుష్కార్ కార్తిక్, సూర్యరెడ్డి తోపాటు ఆర్ఎస్ఎస్ నాయకుల పెద్దఎత్తున పాల్గొన్నారు. ర్యాలీలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

● మడికొండ : మహారాజ్ ఛత్రపతి శివాజీ 395 జయంతిని పురస్కరించుకొని మడికొండలో సోమవారం శోభాయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో శివసేన సభ్యులు, వీహెచ్‌పీ, బీజేపీ నాయకులు దువ్వ వేణు, పొనగోటి వెంకట్రావు, బండ రాజు, గుడుగుల వినయ్ కుమార్, దార ధనుంజయ్, దుప్పెల్లి అరవింద్ పాల్గొన్నారు.

● ఐనవోలు : ఛత్రపతి శివాజీ జయంతిని సందర్భంగా సోమవారం వెంకటాపూరంలో శివాజీ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఐనవోలు వరకు 100 బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తల్లి సెంటర్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు దామేరగిద్దే నేతాజీ ఉపాధ్యక్షుడు అంబీరు శ్రీనివాస్, కోశాధికారి మేజే చిరంజీవి, సంఘం మండల అధ్యక్షుడు కుసుంబ దేవేందర్, గౌరవ అధ్యక్షుడు మోరె సుబ్బారావుల ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ మార్నేని మధుమతి పాల్గొని మాట్లాడారు. ఛత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు దామెరగిద్దే శ్రీకాంత్ ఆధ్వర్యంలో వెంకటాపూరంలో మహాఅన్నదానం నిర్వహించారు. ఉపాధ్యక్షుడు మోకిడి నరేష్, మోరే రాజు పాల్గొన్నారు.

● హసన్‌పర్తి : ఛత్రపతి శివాజీని యువత ఆదర్శంగా తీసుకుని దేశ శ్రేయస్సు, రక్షణ కోసం కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. సోమవారం హసన్‌పర్తి మండల కేంద్రంలో శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు మారపెల్లి రాంచంద్రారెడ్డి, మేకల హరిశంకర్, తాళ్ల శ్యాంసుందర్, ఇమ్మడి కరుణాకర్, ఆలేటి సత్యప్రకాశ్ పాల్గొన్నారు.



శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వినయ్ భాస్కర్

## కేయూ అడ్జంట్ ప్రొఫెసర్లకు హైకోర్టు నోటీసులు

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 19 : కాకతీయ యూనివర్సిటీలో పనిచేస్తున్న 16 మంది రిటైర్డ్ అడ్జంట్ ప్రొఫెసర్లకు రాష్ట్ర హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసింది. 2023 ఫిబ్రవరిలో యూజీసీ, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, ఉల్లంఘించి వర్సిటీలో అడ్జంట్ ప్రొఫెసర్లగా నియమితులయారని ఓ వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అడ్జంట్ ప్రొఫెసర్లతో కేయూ వీసీ, రిజిస్ట్రార్‌లు, రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం.

## నేడు నగరానికి సిరిసిల్ల రాజయ్య

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 19 : స్టేట్ ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య మంగళవారం నగరానికి రానున్నారు. ఇటీవలే ఆయన పదవి బాధ్యతలు చేపట్టిన సంగతి విధితమే. ఈ దశలో ఆయన తొలి సారిగా వరంగల్‌కు వస్తున్నారు.

## న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడి మృతి

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 19: సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కాంమ్రేడ్ రామారావు ఆలియాస్ కూరపాటి లింగమూర్తి (65) సోమవారం హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. గత పది రోజులగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్టు జిల్లా కమిటీ వెల్లడించింది. అమరుడైన లింగమూర్తికి జిల్లా కమిటీ విప్లవ జోహార్లు అర్పించింది. వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన లింగమూర్తి కార్మిక విప్లవ ఉద్యమంలో పని చేశారు. ప్రింటింగ్ అండ్ బైండింగ్ వర్కర్స్ యూనియన్ మొదలుకుని అజంజాహి మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకుడిగా పని చేశాడు. చంద్రపుల్లారెడ్డి నాయకత్వంలో వ్యవసాయక విప్లవోద్యమ నిర్మాణం కోసం వరంగల్, ఖమ్మం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అటవీ ప్రాంతాల్లో పని చేశారు. ప్రభుత్వ నిర్బంధానికి గురై అనేకసార్లు జైలుకు వెళ్లి తిరిగి వచ్చారు. విప్లవోద్యమ నిర్మాణం కోసం రహస్యంగా పని చేస్తూ హైదరాబాద్, నిజామాబాద్, పశ్చిమగోదావరి జిల్లాలో విప్లవ, ప్రజాసంఘాల నిర్మాణం కోసం పని చేశారు. విజయవాడలో రామారావుగా పేరు మార్చుకుని పార్టీ కార్యదర్శిగా ఐఅఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ కమిటీ మెంబర్‌గా పని చేశారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో అమరత్వం పొందాడని న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు వెల్లడించారు. హైదరాబాద్‌లోనే అంత్యక్రియలు జరుగుతాయని పార్టీ వెల్లడించింది. జిల్లా, రాష్ట్ర పార్టీ తరుపున పలువురు నాయకులు లింగమూర్తికి విప్లవాభివందనాలు ప్రకటించారు.



రామారావు (ఫైల్)

## సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి

● నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి

● ఘనంగా మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ వార్షికోత్సవం

హసన్‌పర్తి, ఫిబ్రవరి 19: విద్యార్థులు జీవితంలో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని నిట్ డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి అన్నారు. సోమవారం ఎల్లాపూర్ వద్ద గల మాంటిస్సోరి ప్రైమ్ స్కూల్ వార్షికోత్సవం ఘన ంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. పరిసరాలపై అవగాహన పెంచుకుని, పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు అనంతరం పాఠశాల ఛైర్మన్ జోస్ నెడుంతుండం మాట్లాడుతూ.. విద్యార్థులకు పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల అధ్యక్షుడు గండ్ర సుధాకర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ సీన్ జోస్, డైరెక్టర్లు బైజు వర్గీస్, నూకల శ్రీనివాసరావు, గండ్ర హరీష్‌రెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు

# హనుమకొండలో బాంబు పేలుళ్ల కలకలం

● బండరాళ్లు పడి కారు, బైక్ ధ్వంసం..

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 19: హనుమకొండలో రహస్యంగా జరుపుతున్న కట్టడాల్లో బాంబుపేలుళ్లు జరిగాయి. ఎవరికీ అనుమానం రాకుండా గేట్లకు తాళాలు వేసి ఆరు మాసాలుగా బండరాళ్లు పేలుస్తుండగా.. ఆదివారం జరిగిన భారీ పేలుళ్లలో పెద్దపెద్ద రాళ్లు ఎగిరి పక్కనే ఉన్న పిల్లల ఆసుపత్రి ఎదుట ఉన్న కారు, ద్విచక్రవాహనంపై పడ్డాయి. ఈ ఘటనలో వాహనాలు కారు, బైకు దెబ్బతినగా.. ఎవరికీ ప్రాణాపాయం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం. హనుమకొండ పోలీసు స్టేషన్ వెనుక భాగంలోని కాకాజీకాలనీ, జాళేశ్వరాలయం సమీపంలో హైదరాబాద్‌కు చెందిన ఓ పెద్ద పారిశ్రామికవేత్త షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించేందుకు గత ఆరు మాసాలుగా భూమిలో ఉన్న బండరాళ్లను తొలగించే పనిలో ఉన్నాడు. కొందరు మనుషులను ఏర్పాటు చేసుకుని ముందుగా అక్కడ చేసే పనులు ఎవరికీ కనిపించకుండా ఉండేందుకు చుట్టూ రేకులతో ఎత్తుగా ప్రహరీ నిర్మించాడు. ఎవరికీ అనుమానం రాకుండా కొద్ది రోజులుగా రాళ్లను పేలుడు పదార్థాలతో పేలుస్తూ రాళ్లు గాలిలోకి ఎగురకుండా పెద్ద టైర్లను పేలుడు సంభవించే ప్రదేశంలో పెడుతున్నారు. అయినా పెద్దగా జరిగే పేలుడ వల్ల టైర్లను సైతం గాలిలోకి లేపి కింద పడవేస్తున్నట్టు గతంలో చుట్టుపక్కల ఉండే వారు 100 డయల్‌కు ఫిర్యాదు చేశారు. అయినా ఎవరూ పట్టించుకోలేదని మిన్నకుండిపోయారు. కాగా, ఆదివారం మధ్యాహ్నం సమయంలో ఏర్పాటు చేసిన బ్లాస్టింగ్‌లో పెద్దగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పెద్ద పెద్ద రాళ్లు చుట్టుపక్కల ఉన్న ఇళ్లు, కార్లపై ప డ్డాయి. ఈ పేలుడు శబ్దానికి చుట్టుపక్కల ఉన్న వారు బయటకు వచ్చి చూసి నివ్వెర పోయారు. ఈ ఘటనలో పక్కనే ఉన్న న్యూ డాల్ఫిన్ పిల్లల ఆస్పత్రి ఎదుట పార్కింగ్ చేసిన కారు, ద్విచక్రవాహ నం ధ్వంసమైయ్యాయి. వెంటనే ఆస్పత్రి డైరెక్టర్ కూచన సురేష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దరాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు. విచారణ కోసం అక్కడకు వెళ్లిన పోలీసులను సైతం కార్మికులు, సూపర్‌వైజర్ ఎదురుతిరిగి దురుసుగా ప్రవర్తించినట్టు చెప్పారు.



ధ్వంసమైన కారు అద్దాలు

## మేడారంలో మాస్కుల పంపిణీ

హనుమకొండ అర్బన్, ఫిబ్రవరి 19 : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సోమవారం మేడారం జాతరలో మంత్రి సీతక్క సమక్షంలో మాస్కులను పంపిణీ చేశారు. ఐఎంఏ వరంగల్ శాఖ ఆధ్వర్యంలో అవసరమై 50 వేల ప్రిస్క్రిప్షన్ పాడ్స్ అందజేసినట్లు తెలిపారు. ములుగు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డాక్టర్ శబరీస్, ఐఎంఏ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ విజయ్ రావు, డాక్టర్ రాజేందర్ కుమార్ యాదవ్, డాక్టర్ అప్పయ్య, డాక్టర్ మహ్మద్ అన్వర్, డాక్టర్ బింగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





మాస్కులు పంపిణీ చేస్తున్న ఐఎంఏ సభ్యులు

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే నాయిని

వడ్డెపల్లి, ఫిబ్రవరి 19: అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండలోని విశాల్ భవన్‌లో గ్రేటర్ వరంగల్ 58వ డివిజన్ రాఘవేంద్రనగర్ ఫేస్-2 అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్త కనకయ్య, ప్రధాన కార్యదర్శి బి.శ్రీనివాస్‌రెడ్డిలు ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాకప్పి సత్కరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించేందుకు ఎస్టీమేట్లను వేయాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సమ్మిరెడ్డి, అంజన్‌రావు, రాధాకృష్ణ, ఆర్.రాధాకృష్ణ ఉన్నారు.



ఎమ్మెల్యే నాయినికి వినతిపత్రం ఇస్తున్న కాలనీ కమిటీ బాధ్యులు

## వనదేవతలను దర్శించుకున్న ఎమ్మెల్యే



సమ్మక్క, సారలమ్మ వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కడియం

ధర్మసాగర్, ఫిబ్రవరి19 : మండలంలోని నారాయణగిరి సమ్మక్క, సారలమ్మ దేవతలను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జాతరకు మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయా సంబంధింత శాఖల అధికారులను ఆదేశించారు. వచ్చే జాతర వరకు ఊరి నుంచి గుడి వరకు సీసీ రోడ్డు, లైటింగ్, అమ్మ వారి గద్దెల వరకు గచ్చు, టాయిలెట్స్, నీటి వసతులను ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన హైమ్యాక్స్ లైట్లను ఆయన ప్రారంభించిజాతర ఏర్పాట్ల కోసం కృషి చేసిన దాతలను ఆయన అభినందించారు. జానకీపురంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్సపెల్లిశ్రీధర్, అదే ప్రమాదంలో గాయాపడిన కుర్సపెల్లి అరుణ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. రమాదేవి, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, రమేష్, రాజు, జాతర నిర్వహకులు పాల్గొన్నారు.

## జాతరకు రావాలని ఎమ్మెల్యే నాగరాజుకు ఆహ్వానం



ఎమ్మెల్యే నాగరాజుకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న ధర్మకర్తలు

వడ్డెపల్లి, ఫిబ్రవరి 19: కాజీపేట మండలం కొత్తపల్లి హవేలి శివారు దామెరగుట్ట (ఉర్సు)ల వద్ద గల అమ్మవారిపేటలో ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజును జాతర కమిటీ ధర్మకర్తలు ఆహ్వానించారు. సోమవారం సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నాగరాజును మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జాతర ధర్మకర్తలు దాసి రాందేవ్, ఆవునూరి రాంమూర్తి, బొరి నాగరాజు, బైరి హరినాథ్, ఆవునూరి కుమారస్వామి, నవీన్, ఆవునూరి రామన్న, రాజేష్, గోపి, చింత ప్రకాశ్, స్వామి ఉన్నారు.

# వరంగల్ పోలీసులకు గుర్తింపు తీసుకురావాలి

● వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా ● శిక్షణకు వెళుతున్న కానిస్టేబుళ్లతో సమావేశం



అభ్యర్థుల కిట్లు పరిశీలిస్తున్న సీపీ, పోలీసు అధికారులు

హనుమకొండ క్రైం, ఫిబ్రవరి 19 : వరంగల్ పోలీసులకు కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చే విధంగా శిక్షణ పూర్తి చేసుకుని తిరిగి రావాలని కానిస్టేబుల్ శిక్షణకు వెళుతున్న అభ్యర్థులకు వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు. స్టైపండరీ ట్రెయినీ కానిస్టేబుళ్లగా ఎంపికై తొమ్మిది మాసాల శిక్షణ కోసం వెళుతున్న అభ్యర్థులతో కలిసి సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీపీ అంబర్ కిశోర్ ఝా హాజరై మాట్లాడారు. అభ్యర్థులకు పలు సూచనలు చేశారు. మొత్తంగా 658 మంది అభ్యర్థులను కానిస్టేబుళ్లుగా ఎంపిక చేయడం జరిగిందని ఇందులో 472 మంది పురుషులు, 186 మంది మహిళలు ఉన్నారన్నారు. అభ్యర్థులు తెలంగాణ పోలీసు అకాడమీతో పాటు అంబర్‌పేట, మేడ్చెల్, యూసుఫ్‌గూడా పోలీసు ట్రెయినీ కళాశాలలో 9 నెలల శిక్షణ పూర్తి చేయాలని చెప్పారు. శిక్షణా కాలంలో శారీరకంగా, మానసికంగా, వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అనంతరం అభ్యర్థులకు అందించే శిక్షణ కిట్ (సామాగ్రి)ని పోలీసు అధికారులతో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ రాగ్యానాయక్, ఏసీపీ అనంతయ్య, ఆర్ఐలు శ్రీధర్, సృజన్‌లు పాల్గొన్నారు.

### డీజీపీని కలిసిన సీపీ అంబర్ కిశోర్ ఝా

మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర పరిశీలన కోసం వచ్చిన రాష్ట్ర డీజీపీ రవిగుప్తను సోమవారం వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా కలిశారు. హనుమకొండలోని పోలీసు గెస్ట్‌హౌస్‌లో విశ్రాంతి తీసుకునే సమయంలో డీజీపీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంతరం సాయుధ పోలీసులు డీజీపీకి గౌరవ వందనం చేశారు. డీజీపీ వెంట ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీపీ శివధర్‌రెడ్డి ఉన్నారు. డీజీపీని కలిసిన వారిలో సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ, ఎస్బీ ఏసీపీ జితేందర్‌రెడ్డి ఉన్నారు.

## కేఎంసీ కాంట్రాక్టు పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ అర్బన్, ఫిబ్రవరి 19: కాకతీయ మెడికల్ కాలేజీలో నూతనంగా ప్రారంభించే మల్టీ డిసిప్లినరీ రీసెర్చ్ యూనిట్‌లో సైంటిస్ట్ బీ, సైంటిస్టు సీ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పని చేసేందుకు అనుభవం గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 15లోగా దరఖాస్తులు కాలేజీ వెబ్‌సైట్‌లో సమర్పించాలని తెలిపారు.

## హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలని నిట్ స్కాలర్స్ ధర్నా

కాజీపేట, ఫిబ్రవరి 19: నిట్ స్కాలర్స్‌కు హౌస్ రెంట్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చూస్తూ సోమవారం నిట్ పీహెడీ స్కాలర్స్ ధర్నా చేశారు. అడ్మిషన్ ఫార్మాట్‌లో హెఆర్ఏ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకుండా తమను అన్యాయానికి గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్స్ ధర్నా నిర్వహించిన అనంతరం నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధికి వినతి పత్రం అందజేశారు.

## వేయిస్తంభాల గుడికి హుండీల బహూకరణ

హనుమకొండ, ఫిబ్రవరి 19 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ ఎక్సైజ్ కాలనీకి చెందిన కోమాకుల చేతన్ ఆనంద్ శ్రావణి వారి తల్లిదండ్రులు కోమాకుల వెంకటేశ్వర్లు, సుజాత దంపతులు రూ.120 లక్షల విలువ చేసే హుండీలను కానుకగా సోమవారం అందచేశారు. ఆలయ ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ సమక్షంలో ఈవోకు వీటిని అందచేశారు. శివరాత్రి ఉత్సవాల్లో భ క్తులు కానుకలు సమర్పించేందుకు ఈ హుండీలు ఎంతో ఉపయోగపడతాయని ఈ వో తెలిపారు.

## నిట్, ఎంఎస్‌ఎంఈ మధ్య అవగాహన ఒప్పందం

కాజీపేట, ఫిబ్రవరి 19 : నిట్ వరంగల్, మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైసెస్ (ఎంఎస్ఎంఈ) మధ్య సోమవారం ఎంఓయూ కుదిరింది. ఈ మేరకు నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి, హైదరాబాద్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ జనరల్ డాక్టర్ గ్లోరీ స్వరూప ఎంఓయూపై సంతకాలు చేసి ఒప్పందపత్రాలు మార్చుకున్నారు. ఈ ఎంఓయూతో అధ్యాపకులు, విద్యార్థుల కోసం ఓరియంటేషన్, శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ప్రొఫెసర్‌లు తెలిపారు. అంతకుముందు నిట్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ నిర్వహించారు.

## ఉద్యోగ కల్పనకు కృషి

హనుమకొండ అర్బన్, ఫిబ్రవరి 19: ఎంజీఎం ఆస్పత్రిలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించేందుకు కృషి చేస్తానని తెలంగాణ ప్రజారోగ్య ఉద్యోగుల సంఘం (ఐఎన్‌టీయూసీ 3194) నేత బత్తిని సుదర్శన్‌గౌడ్ తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రికి కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బీఆర్ఎస్ అనుబంధ కార్మిక విభాగానికి రాజీనామా చేసి ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘంలో ఎంజీఎం బ్రాంచ్ అధ్యక్షురాలు జి.ప్రేమలత ఆధ్వర్యంలో 50 మంది సోమవారం చేరారు. కార్తీక్, ఫయిజ్ మొయినుద్దీన్, వీరేందర్, సిద్దయ్యచారి, గౌతమ్, రతన్, బిల్లా నవీన్ పాల్గొన్నారు.

## బదిలీ అధికారుల కృషి అభినందనీయం

హనుమకొండ రూరల్, ఫిబ్రవరి 19: జిల్లాలో విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్లిన డీఆర్‌డీవో శ్రీనివాస్ కుమార్, డీపీవో జగదీశ్వర్, డీటీసీ పురుషోత్తంలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో బదిలీపై వెళుతున్న అధికారులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, డీఆర్‌వో వైవి.గణేష్, జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవో ఎల్.రమేష్, స్వీప్ నోడల్ అధికారి ఎం.హరిప్రసాద్, జిల్లా అధికారులు రాంరెడ్డి, మాధవీలత, చంద్రశేఖర్, అశోక్ కుమార్, శంకరయ్య, మధురిమ, నాగేశ్వర్‌రావు, సత్యనారాయణరెడ్డి, వెంకటనారాయణ, వసంతలక్ష్మీ, నీరజ, సత్యనారాయణ, భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మేడారానికి తరలిన బల్దియా సిబ్బంది

జీడబ్ల్యూఎంసీ(హనుమకొండ సిటీ), ఫిబ్రవరి 19 : పారిశుధ్య విధుల నిర్వహణకు వరంగల్ మహానగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది మేడారానికి తరలారు. సోమవారం హనుమకొండలోని బల్దియా ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేక బస్సుల్లో బయలుదేరారు. మేయర్ గుండు సుధారాణి జెండా ఊపీ బస్సులను ప్రారంభించారు. 550 పారిశుధ్య కార్మికులు, 30 మంది జవాన్లు, ఆరుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు శానిటరీ సూపర్‌వైజర్లు, స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు మేడారానికి కేటాయించినట్లు అధికారులు తెలిపారు.

## డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్

కాళోజీ జంక్షన్, ఫిబ్రవరి 19: హనుమకొండ డిప్యూటీ ట్రాన్స్‌ఫోర్ట్ కమిషనర్‌గా డాక్టర్ పుప్పాల శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆదిలాబాద్ నుంచి బదిలీపై హనుమకొండకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌కు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే వాహన యజమానులకు సకాలంలో సత్వర సేవలు అందించేందుకు చర్యలు చేపడతానని తెలిపారు.



## ఎంపీ రవిచంద్రను సత్కరించిన మాజీ మంత్రి

హనుమకొండటౌన్, ఫిబ్రవరి 19: ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు రాజ్యసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఎంపీ రవిచంద్రను సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి హైదరాబాద్‌లో కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



రవిచంద్రను సత్కరిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



ఆంధ్రజ్యోతి HANUMAKONDA RURAL
మంగళవారం 20 ఫిబ్రవరి 2024

# హనుమకొండ రూరల్

• పరకాల • నడికూడ • ఆత్మకూరు • దామెర • శాయంపేట • ఎల్కతుర్తి • భీమదేవరపల్లి • కమలాపూర్

## మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి

దామెర, ఫిబ్రవరి 19: ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో ప్రతీ రెండు సంవత్సరాలకు ఒకసారి అంగ రంగ వైభవంగా జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాలని తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం అయన ప్రకటనలో వెల్లడించారు. అతి పెద్ద గిరిజన నేపథ్యం కలిగిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదాను కల్పించాలన్నారు. రాష్ట్రంలోనే సుమారు రెండు కోట్ల మంది భక్తులు జాతరకు తరలి వచ్చి వన దేవతలను దర్శించుకుంటారని పేర్కొన్నారు. కాగా, సమ్మక్క-సారలమ్మ జాతరను మరింత అభివృద్ధి చేసేందుకు గానూ తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మూడు రోజులు పాటు సెలవులను ప్రకటించాలని కోరారు.



మంత్రికి ఆహ్వానపత్రం అందజేస్తున్న జాతర ఇన్‌చార్జి ఈవో కిషన్‌రావు, తదితరులు

## జాతరకు రావాలని మంత్రి పొన్నంకు ఆహ్వానం

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: మండలంలోని ముల్కనూర్, కొత్తకొండలలో ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే జరిగే శ్రీసమ్మక్క-సారలమ్మ జాతరకు రావాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జాతర ఇన్‌చార్జి ఈవో కిషన్‌రావు సోమవారం ఆహ్వానం పలికారు. ముల్కనూర్‌లో జరిగే సమ్మక్క జాతరకు సుమారు రూ. 3లక్షల మంది భక్తులు హాజరవుతారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర జరిగే సమయంలో హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. వీలు చూసుకొని జాతరకు వస్తానని మంత్రి పొన్నం హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్లు మాడ్గుల వీరస్వామి, రవీందర్, ఆదరి రవీందర్, కొల్గూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పనులను తనిఖీ చేసిన డీఆర్‌డీవో



గూడూర్‌లో ఈజీఎస్ పనులను తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న డీఆర్‌డీవో శ్రీనివాసరావు

కమలాపూర్ (ఎల్కతుర్తి), ఫిబ్రవరి 19: మండలంలోని కమలాపూర్, అంబాల, గూడూరు గ్రామల్లో పలు ఈజీఎస్ పనులకు జిల్లా అడిషనల్ డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు సోమవారం అకస్మికంగా తనిఖీ చేశారు. నర్సరీలను పరిశీలించి వచ్చే వర్షాకాలంలో హరిత హారంలో భాగంగా మొక్కలు నాటడానికి మొక్కలను పెంచి అందుబాటులోకి తీసుకరావాలని నర్సరీ నిర్వహకులకు సూచించారు. అనంతరం చెరువు పూటిక తీత పనులను పరిశీలించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనుల వద్ద కనీస వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏపీవో రమేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

### ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ రవీందర్

ఆత్మకూరు, ఫిబ్రవరి 19: సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు రక్షణ కవచం వలె నిలవాలని ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. సోమవారం మండలంలోని ఓ ఫంక్షన్‌హాలులో ఆత్మకూరు సీఐ సంతోష్ అధ్యక్షతన అగ్రంపహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీసులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీసీపీ మాట్లాడుతూ.. జాతరలో ఎలాంటి అంవాఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు డేగ కన్నుతో నిఘా నిర్వహించాలని సూచించారు. పోలీసులు అంకితభావంతో పనిచేయాలని, జాతర విజయవంతంలో కీలకపాత్ర పోషించాలన్నారు. జాతరలో ఎలాంటి దొంగతనాలు, దోపిడీలు జరగకుండా గట్టి భద్రత ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర రోడ్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. జాతర బందోబస్తుకు 333 మంది పోలీసులను ఏర్పాటు చేశామని, రద్దీని బట్టి మరింత మంది బలగాలను రప్పిస్తామన్నారు. మఫ్టీ పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్, సీఐలు రవిరాజు, రంజిత్ రావు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

### నివాళులర్పించిన నాయకులు, యువకులు

పరకాల, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ జయంతిని మండలంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మండల ఆరె కుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఎడ్డె రమేశ్‌బాబు, పట్టణ అధ్యక్షుడు నాగుర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి బస్టాండ్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగుర్ల రాజేశ్వర్‌రావు, అడగాని జనార్దన్ రావు, ఇజ్జగిరి రాజేందర్, వాడికారి శివాజీ, మటికె శ్రీనివాస్, బదారగాని రాకేష్, లడే సంపత్, ఎండిగే శ్రీనివాస్, సాంబశివరావు, వీరబాయి, సంతోష్, రమేశ్, రవీందర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

● ఆత్మకూరు: ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని శివాజీ విగ్రహానికి పూలమాల వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ వాది పెరుమాండ్ల శ్రీనివాస్, చలనచిత్ర రచయిత తనుగుల శ్రీనివాస్, తనుగుల సుకుమార్, మధుసూదన్, దామెర రాజు, మహేష్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పెద్దాపూర్‌లో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం మండల అధ్యక్షుడు గువ్వాటి సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి హరీష్ రావు, హరినాథ్, శివాజీ, రాజేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు. పెంచికలపేటలో ఛత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన పొనుగోటి రమణాచారి, నీలివేరు ప్రభాకర్, గోవిందు రవి కుటుంబాలకు చెందిన వారిని శివాజీ ట్రస్ట్ బృందం సభ్యులు పరామర్శించి, బియ్యం, సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు అన్న కృష్ణ, ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, మంగ రాజు, మంగ సందీప్, బొల్లికొండ వెంకటేశ్వర్లు, మహేందర్ పాల్గొన్నారు.

● శాయంపేట: మండల కేంద్రంలో శివాజీ జయంతి వేడుకలు ఆరె సంక్షేమ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు దుర్నాల రాజు, గౌరవ అధ్యక్షుడు పాపారావు శివాజీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మోకిడె మహేందర్, మండల నాయకులు అంబరకొండ రాజేశ్వరరావు, దామెరకొండ కొమురయ్య, రవీందర్, రాజేందర్, రాజు, శంకర్, సచిన్, శివ, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

● భీమదేవరపల్లి : మండలంలోని రత్నగిరిలో శివాజీ జయంతి వేడుకలను మండల ఆరె సంఘం అధ్యక్షుడు అంబీరు సాంబాజీరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నగిరిలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అంబీరు రామారావు, కొరెట్లపల్లి కిరణ్, నవీల మల్లయ్య అంబీరు స్వామి, కొరెట్లపల్లి నాగయ్య, కొరెట్లపల్లి గోపికృష్ణ, వంశీకృష్ణ, సదాశివరావు, అంబీరు శివాజీ, తాజా మాజీ సర్పంచ్ వంగ సురేష్, ఎంపీటీసీ మహబూబ్‌అలీ, మాజీ ఉపసర్పంచ్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.



రత్నగిరిలో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆరె సంక్షేమం సంఘం నాయకులు

● ఎల్కతుర్తి: మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సై గోదారి రాజ్‌కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, నాయకులు బూర్గుల రామారావు, గోలి రాజేశ్వర్‌రావు, శివాజీ, రాజు, సంతాజీ, కడారి రాజు, యాదగిరిగౌడ్, చిరంజీవి, సుధాకర్‌రావు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

● **కమలాపూర్‌లో..**

కమలాపూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో శివాజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మర్రిపెల్లిగూడెంలో గ్రామ యువకులు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ ఆర్య క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, పలు కుల సంఘాల నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవుల కోసం కాంగ్రెస్‌లో చేరలేదు

### పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల, ఫిబ్రవరి 19: తాను పదవుల కోసం కాంగ్రెస్‌లో చేరలేదని, పరకాల అభివృద్ధి కోసమే పార్టీలో చేరినట్లు పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తెలిపారు. సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యాడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఉద్యమకారులకు న్యాయం చేస్తున్నారని, అందుకోసమే నాతోపాటు ఉన్న తెలంగాణ ఉద్యమకారులందరూ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని వారందరితో చర్చించిన తరువాతనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి నర్సంపేటను ఎన్నో రకాలుగా అభివృద్ధి చేశారని, పరకాలను కూడా అభివృద్ధి చేస్తారనే నమ్మకంతోనే వారితో కలిసి పని చేసేందుకు పార్టీలో చేరినట్లు తెలిపారు. రాబోయే పరకాల మునిసిపల్ ఎన్నికల్లో 22 సీట్లకు 22 గెలిచే విధంగా కృషి చేస్తానని, ఎంపీ ఎన్నికల్లో ఎవరిని నిలబెట్టినా గెలిపించుకుంటానని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పూజారి సాంబయ్య, ఈర్ల చిన్ని, రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్ పంచగిరి జయమ్మ, మాజీ ఎంపీపీలు ఒంటేరు రాంమూర్తి, పావుశెట్టి సుకన్య, లక్ష్మీపురం మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్ల చిన్ని బొచ్చు చందర్, చిన్నాల గోనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర స్పెషల్ బస్సులు ప్రారంభం



మేడారం జాతర బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఏసీపీ కిశోర్ కుమార్

పరకాల, ఫిబ్రవరి 19: పట్టణ కేంద్రంలోని పశువుల సంత నుంచి నుంచి మేడారం మహా జాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆర్టీసీ బస్సులను పరకాల ఏసీపీ కిశోర్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించాలని భక్తులకు సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం వల్ల సమ్మక్క, సారలమ్మ తల్లుల దర్శనం త్వరగా అవుతుందని, ఆ దిశగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. జాతరకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిన్నపిల్లలు, ఆభరణాలు, ఇతర విలువైన వస్తువుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. 250 బస్సులను వివిధ డిపోల నుంచి తీసుకువచ్చి పరకాల నుంచి ప్రత్యేకంగా మేడారం స్పెషల్ బస్సులను నడిపిస్తున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.

## మినీ జాతరకు ముస్తాబవుతున్న జోగంపల్లి

### ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీడీవో ఫణిచంద్ర



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఫణిచంద్ర

శాయంపేట, ఫిబ్రవరి 19: మండలంలోని జోగంపల్లి శివారులోని పెద్ద కోడెపాక రెవెన్యూ పరిధిలోని సమ్మక్క సారలమ్మ మినీ జాతర పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో జాతర ప్రదేశంలో భక్తుల సౌకర్యార్థం రూ.3.80 లక్షల నిధులతో తాత్కాలిక మరుగుదొడ్లు, తాగునీరు, స్నాన ఘట్టాలు ఏర్పాటు చేస్తున్నారు. గ్రిల్స్, గద్దెలకు రంగులు వేసి, పారిశుద్ధ్య పనులు చేపట్టారు. మండలంలోని భక్తులతోపాటు పరకాల, రేగొండ మండలాల భక్తులు సైతం ఇక్కడి జాతరకు వచ్చి, సమ్మక్క సారలమ్మల దర్శనం చేసుకుంటారు. గిరిజన పూజారుల ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 24 వరకు సమ్మక్క సారలమ్మల జాతర నిర్వహించనున్నామని, అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయినట్లు జాతర కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాష్ రెడ్డి తెలిపారు. జాతర పనులను సోమవారం ఎంపీడీవో ఫణిచంద్ర పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎంపీవో, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ వైస్ చైర్మన్ దూదిపాల చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరికోల్‌లో వనం ఎల్లమ్మ వేడుకలు



జల బిందెలతో వెళ్తున్న గౌడ సంఘం కులస్థులు

నడికూడ, ఫిబ్రవరి 19: మండలంలోని వరికోల్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వనం ఎల్లమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమదగ్ని మహామునిల విగ్రహాలకు జల బిందెలతో అభిషేకాలు నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడు పోశాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న, గీత పారిశ్రామిక సంఘం పరకాల నియోజకవర్గ కన్వీనర్ పోశాల రమేష్‌గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పోశాల సురేష్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కోదండ రామాలయ నూతన కమిటీ

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: మండలంలోని గట్లనర్సింగాపూర్‌లోని కోదండ రామచంద్రస్వామి దేవాలయం నూతన కమిటీని ఆలయ నిర్మాణ దాత గుండవరపు వనజాదేవి-భాస్కర్‌రావు దంపతులు సోమవారం ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ శ్రావణి-పవన్‌రావు దంపతులు, అధ్యక్షులుగా పామేర స్వాతి-సుమన్‌రావు దంపతులు, ఉపాధ్యక్షుడిగా వడ్డెపల్లి రాంమోహన్, ప్రధాన కార్యదర్శిగా కడారి రమేష్, ప్రచార కార్యదర్శిగా బొడిగే శ్రీనివాస్, కార్యదర్శిగా కొండ స్వరూప, సహాయ కార్యదర్శిగా గుజ్జ రమాదేవి, కోశాధికారిగా కన్నోజు రవీంద్రచారి, కార్యవర్గ సభ్యులుగా పోల్నేని రాంకిషన్‌రావు, చల్లూరి వీరబ్రహ్మం, నాగరవేణ రవి, పోల్నేని శ్వేత, కడారి స్వరూప, పెద్దబోయిన స్వరూపలను నియమించారు. కమిటీ ప్రత్యేక ఆహ్వానితులుగా గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు ఉంటారని వారు తెలిపారు.

## బీఎస్‌పీ నూతన కమిటీ నియామకం

పరకాల, ఫిబ్రవరి 19: బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు పరకాల అసెంబ్లీ నూతన కమిటీ నియామకం సోమవారం చేపట్టినట్లు జిల్లా అధ్యక్షుడు అమ్మఒడి శ్రీనివాస్ తెలిపారు. నూతన అధ్యక్షుడిగా అమ్మ సాంబయ్య, ఉపాధ్యక్షుడిగా అర్షం మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా మేకల విష్ణు, కార్యదర్శిగా దామెర రాజేందర్, కోశాధికారిగా బొట్ల రాజ్ పూలే ఎన్నిక అయినట్లు అయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి యువకిశోర్, ఆముదాలపెల్లి మల్లేశంగౌడ్, పెండెల మహేందర్, రాంజీ గౌతమ్, మంద ప్రభాకర్, వెంకటేష్, రవి, సంధ్యారాణి, సులోచన, అమీర్ పాల్గొన్నారు.

## ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: విద్యార్థులు ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని కావేరి సీడ్స్ ఎండీ గుండవరపు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం రూ. 25లక్షల సొంత నిధులతో గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్మించిన సైన్స్ ల్యాబ్‌ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలో విద్యార్థులు హైస్కూల్ నుంచే సైన్స్‌పై ఎంతో అవగాహన పొందుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌పై అవగాహన కల్పించేందుకు సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించానన్నారు. కార్పొరేట్ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు దీటుగా పోటీ పరీక్షల్లో సత్తా చాటాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు అన్ని రకాల ఇతర సౌకర్యాలు కల్పిస్తానన్నారు. ఉపాధ్యాయులు మెరుగైన ఫలితాలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కావేరి సీడ్స్ ప్రొడక్షన్ మేనేజర్ పామేర సుమన్‌రావు, ఎంపీపీ జక్కుల అనిత-రమేష్, హెచ్‌ఎంలు కుమారస్వామి, బోడ రవీందర్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, పొల్నేని రాంగోపాల్ రావు, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 19: భీమదేవరపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు సోమవారం యానిమాల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం అందజేసినట్లు హెచ్‌ఎం ప్రభాకర్ తెలిపారు. సుమారు రూ. 60వేల విలువ గల ఈ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా ఈ వాటర్ ప్లాంట్‌ను అందజేశారు. విద్యార్థులు ఈ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వాటర్ ప్లాంట్ ను అందజేసిన కంపెనీ వారికి హెచ్‌ఎం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ మహేష్, ప్రతినిధులు రాజ్‌కుమార్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

కమలాపూర్ (ఎల్కతుర్తి), ఫిబ్రవరి 19: మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన సీఆర్‌పీఎఫ్ జవాన్ తెప్ప శ్రావణ్‌కుమార్ ఇటీవల రైలు కింద పడి మృతి చెందగా సోమవారం సీఆర్‌పీఎఫ్ అధికారులు రూ. 50 వేలను మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌స్పెక్టర్ తిరుపతి తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్, ఎంపీటీసీ లక్ష్మి రవిందర్, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునఃనిర్మాణానికి దాతలు ముందుకు రావాలి



చైర్మన్ రమణారెడ్డికి విరాళం అందిస్తున్న పెంట రవి, తదితరులు

దామెర, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని అతి ప్రాచీన శివాలయ పునఃనిర్మాణానికి దాతలు ముందుకు రావాలని శివం టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ బిల్లా రమణారెడ్డి కోరారు. ఎంతో పురాతన ప్రాశస్త్యం కలిగిన శివాలయ పునఃనిర్మాణ పనులు చేపట్టగా సోమవారం అభివృద్ధి, నిర్మాణ పనులను రమణారెడ్డితో పాటు పలువురు ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షించారు. అనంతరం శివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు దాతలు తమ విరాళాలను అందించారు. దామెర గ్రామానికి చెందిన పెంట రవి-రాణి దంపతులు రూ. 10,116లు, గంగిడి రాజేందర్‌రెడ్డి-లత దంపతులు రూ.10,116లు, మాదారపు జ్యోతి-సంపత్ దంపతులు రూ.10,116లు, దామెరుప్పుల రజిత-మధుబాబు దంపతులు రూ. 2,116లను అందించారు. కాగా, మార్చి 1నుంచి 3వరకు శివాలయ పునఃప్రతిష్ఠాపనోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పునఃనిర్మాణ దాతలు, గ్రామ పెద్దలు చందుపట్ల సత్యవర్ధన్‌రెడ్డి, మేరుగు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర కమిటీల ఎన్నిక

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 19: ఎల్కతుర్తి మండలం దామెరలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చల్లా రమణారెడ్డి, అధ్యక్షుడిగా ఠాగూర్ రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా పొంద్రాల భిక్షపతి, కోశాధికారిగా పండుగ వెంకటేశ్వర్లు, సభ్యులుగా చల్లా రవిందర్‌రెడ్డి, గొర్రె ఆదాం, వేముల రజిని, కుక్కల రాజులను ఎన్నుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర ఏర్పాట్లు చేస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

● **కన్నూరులో..**

చైర్మన్‌గా నల్లాని సురేష్, డైరెక్టర్లుగా అక్కపెల్లి కొమురయ్య, దొనకొండ వెంకమ్మ, ఇగ్గోజు రమణాచారి, గోపగోని రమేష్, పెరుక రమేష్, తిరుపతి మహేందర్, వర్ధినేని విజేందర్‌రావు, తాళ్లపెల్లి తిరుపతి, నరిగే రాములు, దర్శుల భిక్షపతి, నూనే దేవేందర్, పెరుక మహేందర్, ఆల్లెపు శ్రీనివాస్, పొరండ్ల సుమంత్, గుమ్మడి తిరుపతి, బచ్చాల అనితలను ఎన్నుకున్నారు.

● **కమలాపూర్‌లో..**

చైర్మన్‌గా అంకర్ అశోక్, ఉపాధ్యక్షుడిగా బాలసాని హరీష్, డైరెక్టర్లుగా ఆడెపు విజయ, కొలుగూరి కుమారస్వామి, మౌటం రాజు, కోడేపాక రవి, బండి ప్రశాంత్, రాంశెట్టి ముదు, మస్న చంద్రశేఖర్, శనిగరం రవిందర్, కాంబంపతి ప్రసాద్, మౌటం బాలాజీ, మెండు రాజు, మౌటం రాజు, వైనాల సాంబయ్య, తిరుగోప్పుల నరేష్, జక్కు లావణ్య, పులికంటి ప్రభాకర్, కొండ మొగిళి, శనిగరం రవిందర్, వెనిశెట్టి మునిందర్, మాట్ల మనోజ్, పుల్ల సునిల్‌కుమార్, ఒసుకుల వెంకటేష్, వైనాల వంశీ, కిన్నెర కృష్ణమూర్తి, పిల్లి సంపత్, వంగోజు రజితలను ఎన్నుకున్నారు.

## రోడ్డు నియమాలు ప్రతీ ఒక్కరు పాటించాలి

శాయంపేట, ఫిబ్రవరి 19: ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు రోడ్డు నియమాలు తప్పక పాటించాలని శాయంపేట ఎస్సై దామెరుప్పుల దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని రోడ్లకు ఎ సోమవారం ఎస్సై ఆధ్వర్యంలో మరమ్మతులు నిర్వహించారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై మాందారిపేట స్టేజీ వద్ద వాహనాలు వేగంగా రాకుండా అలాగే మూలమలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్‌లు వేయిస్తూ, గుంతలను పూడ్చి వేశారు.

ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మేడారం మహా జాతర దృష్ట్యా రోడ్లపై వాహనాలు అధికంగా ప్రయాణిస్తుంటాయని, వాహనదారులు జాగ్రత్తగా నడుపుతూ తమ గమ్యాలను సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ఈ క్రమంలో మద్యం సేవించకుండా, ఓవర్ స్పీడ్ పోకుండా, రోడ్డు నియమాలు పాటిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కారును ఢీ కొన్న ఆర్టీసీ బస్సు

దామెర, ఫిబ్రవరి 19: జాతీయ రహదారి-163లోని దామెర క్రాస్ రోడ్‌లో కారును ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్-2 డిపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఏటూర్‌నాగారం వైపు నుంచి హనుమకొండకు వస్తోంది. ఈ క్రమంలో దామెర క్రాస్ రోడ్‌లోని ఆపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ వద్ద నుంచి కారు హనుమకొండ వైపునకు వెళ్తుండగా అపోలో రీచ్ ఎస్ఎస్ఆర్ హాస్పిటల్ మూల మలుపులో రోడ్డుపై కారును ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొంది. ఈ ఘటనలో కారు ముందు భాగంలో పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లోని నర్సరీలను సంరక్షించాలి

దామెర, ఫిబ్రవరి 19: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని నర్సరీలను సంరక్షించాలని ఎంపీడీవో జి.కల్పన సూచించారు. సోమవారం మండలంలోని పలు నర్సరీలను ఎంపీడీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న ఖరీఫ్‌లో మొక్కలను పెద్ద సంఖ్యలో నాటేందుకు అన్ని రకాల మొక్కలను పెంచాలని తెలిపారు. అలాగే విత్తనాల కోసం సకాలంలో బ్యాగ్ ఫిల్లింగ్ పూర్తి చేయాలని సూచించారు. తద్వారా మొలక శాతాన్ని పెంచాలని, మొలక రాని బ్యాగుల్లో తిరిగి గులాబీ, గన్నేరు, మందార వంటి మొక్కలను నాటాలని తెలిపారు. అదే విధంగా నర్సరీల్లో షేడ్ నెట్‌లను వినియోగించాలని సూచించారు. ప్రైమరీ బెడ్‌లను తయారు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో కె.వి.రంగాచారి, ఈజీఎస్ ఏపీవో శారద, ఈసీ, టీఏ, జీపీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.